

VOLUME 17 (New Testament) ACTS, Part 4

# మార్పు (పరివర్తన)

**Author : Ruth B. Greiner Illustrator : Frances H. Hertzler**

ఇంగ్లీషు భాష నుండి భారతీయ భాషలన్నిటిలోకి (తెలుగులోకి) తర్జుమా చేయుటకు గుడ్‌లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాదు, తెలంగాణా వారికి బైబిల్ విజువల్స్ ఇంటర్ నేషనల్ వారిచే వ్రాతపూర్వక అనుమతి ఇవ్వబడింది. ఈ పాఠములను కాపీ (జిరాక్స్) చేసుకోవడమూ, మా అనుమతి లేకుండా ఇతరులకు అమ్మడమూ **చట్టరీత్యా నేరము.**

## 1 వ పాఠము
## సౌలు - ఒక యూదుడు మార్పుచెందెను

**చదువవలసిన వాక్య భాగాలు:**

అపోస్తలుల కార్యములు 8: 1-3; 9:1-22; 22:1-16; 26:4-20.

**పాఠం గురి:** సౌలులో వచ్చిన మార్పును, అంటే అతను ఏవిధంగా ప్రభువు వైపుకు పూర్తిగా తిరిగాడో, ప్రభువుకు ఎట్లా సేవచేసాడో చూపించడం.

**మీ విద్యార్థులు ఏమి తెలుసుకోవాలి:** పాపములు క్షమించబడడం ద్వారా కలిగే ఆనందం ఎవరైనా పొందాలనుకుంటే, వారు దేవునివైపు తిరగాలని, మార్పుచెందాలని తెలుసుకోవాలి.

**మీ విద్యార్థులు ఏమనుకోవాలి:** చేసిన పాపముల విషయమై క్షమాపణ పొందాలని అనుకోవాలి.

**మీ విద్యార్థులు ఏమి చేయాలి:** ప్రభువైన యేసు క్రీస్తు దేవుని కుమారునిగా విశ్వసించడం, ఆయనను స్వంత రక్షకునిగా స్వీకరించాలి.

**ఉపాధ్యాయుల, విద్యార్థుల నోటుపుస్తకం కోసం పాఠం యొక్క సంక్షిప్త రూపం:**

1. సౌలు క్రైస్తవులను చెరసాలలో వేయించడం. (అపొస్తలుల కార్యములు 8: 1-3; 22:1-4; 26:4-11)
2. సౌలు క్రైస్తవులను బంధించుటకు వారి వెంటపడటం. (అపొస్తలుల కార్యములు 9:1-2; 22:5; 26:11-12)
3. సౌలుతో ప్రభువు మాట్లాడడం. (అపొస్తలుల కార్యములు 9:3-19; 22:6-16; 26:13-18)
4. ప్రభువైన యేసు గురించి సౌలు మాట్లాడడం. (అపొస్తలుల కార్యములు 9:20-22; 26:19-20)

**గుర్తుంచుకోవలసిన వాక్యభాగం:**

"-మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.." -మత్తయి 18:3.

**పాఠము:**

సౌలు తార్సు (కిలికియ ముఖ్యపట్టణం)లో జన్మించాడు. అతను ఒక గర్విష్ఠి. అతడు బాలునిగా ఉండగానే, గ్రీకు భాషనూ, గ్రీకు ప్రజల ఆచారాలనూ నేర్చుకున్నాడు. కాని అతని తల్లిదండ్రులు హెబ్రీయులు గనుక వారి కుమారుడు మంచి యూదుల విధ్యాభ్యాసాన్ని చేయాలని వారు కోరుకున్నారు. కాబట్టి వారు సౌలును యెరూషలేములో ఉన్న గమలీయేలు అను ఒక జ్ఞానముగల ఆచార్యుని వద్దకు పంపారు. యూదుల మతపరమైన ధర్మశాస్త్రములో ప్రజ్ఞతో పాటు ఎంతో గౌరవ మర్యాదలు పొందుతున్న అతను చెప్పే విషయాలను సౌలు ఎంతో శ్రద్ధగా విన్నాడు. చివరకు, యూదుల ధర్మశాస్త్రమును నేర్చుకొని దానికి విధేయత చూపిస్తూ తిరుగులేని పరిసయ్యుడయ్యాడు. యూదా మత ధర్మాలకు విధేయత చూపడమే పరలోకమునకు వెళ్ళే మార్గమని ఇతర పరిసయ్యుల వలే అతను కూడా నమ్మాడు.

ఈ కాలంలోనే కొందరు క్రైస్తవులతో అతనికి పరిచయం కూడా ఏర్పడింది. కాని వారితో అతను ఏకీభవించేవాడు కాదు. వాస్తవానికి, వారిని చీదరించుకునేవాడు! ప్రభువైన యేసును ఎప్పుడూ సౌలు చూడలేదు. కాని ఆయన గురించి చాలా విషయాలు విన్నాడు. క్రైస్తవులు ఆయనను దేవుని కుమారునిగా సూచిస్తారనీ అతనికి తెలుసు. యేసు క్రీస్తు పొందిన సిలువ మరణం గురించి అతను విన్నాడు. యేసు చనిపోయాడనే విషయం ఏమాత్రం అనుమానం లేకుండా అతను అర్థంచేసుకున్నాడు. అయితే యేసును వెంబడించేవారు మాత్రం ఎందుకు ఆయన గురించి మాట్లాడుతున్నారో అతనికి అర్థం కాలేదు. యేసు అనుచరుడైన స్తెఫను యేసు క్రీస్తు గూర్చి మాట్లాడుతున్నాడని సౌలుకు తెలిసి, ఆయనను చంపుటకు అంగీకరించాడు. కాబట్టి స్తెఫను రాళ్ళతో కొదుతున్నప్పుడు, అతనిని రాళ్ళతో కొడుతున్న వారి బట్టలకు సౌలు కాపలా ఉన్నాడు.